కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు!

- గండీడ్‌లో ఆగని ఇసుక అక్రమ రవాణా
- 20 ట్రాక్టర్లకు అనుమతి.. అనధికారికంగా 80 ట్రాక్టర్లలో తరలింపు

రంగారెడ్డి పల్లి వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు

గండీడ్, మార్చి 19 : మండల కేంద్రంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ప్రభుత్వ పనుల పేరిట ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో రోడ్లు వేసేందుకు గత నెలలో అనుమతుల పేరుతో ఇసుక దందాకు తెరలేపారు. దాదాపు అన్ని గ్రామాల్లోని రాతి ఇసుకతో రోడ్లు పూర్తి చేశారు.. పూర్తయిన రోడ్ల పేరుపై రోజుకూ వంద ట్రాక్టర్లు నడిపిస్తూ రంగారెడ్డిపల్లి వాగును గుల్ల చేస్తున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒక ట్రాక్టకు రెండు ట్రిప్పుల ఇసుకను అనుమతినిస్తున్నారు. కానీ రెవెన్యూ సిబ్బంది ఎవరూ లేకపోవడంతో దూరం ఊళ్లవారు ఒక్కో ట్రాక్టరుకు 5 ట్రిప్పులు.. దగ్గర గ్రామాల వరు 19 ట్రిప్పులు తరలిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ మండల నాయకులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా అధికారులు ఎవరైనా వస్తారేమోనని స్థానిక తాసీల్దార్ కార్యాలయ సిబ్బంది మంగళవారం అనుమతులిచ్చిన.. ఇవ్వని ట్రాక్టర్లను వాగు నుంచి వెళ్లేలా చేసినట్లు తెలిసింది. అయితే బుధవారం ఎవరూ రారని తెలవడంతో మళ్లా వందకుపైగా ట్రాక్టర్లు ఇసుకను తరలస్తున్నాయి. ఈ విషయమై తాసీల్దార్ నాగలక్ష్మి వివరణ కోరగా.. మేము ఊరికే ఇసుక అనుమతి ఇస్తలేం.. పంచాయతీరాజ్ ఏఈలు అవసరం ఉందని దరఖాస్తులను కలెక్టర్ కార్యాలయానికి పంపాక ప్రొసీడింగ్ వచ్చాకే అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. ఈ విషయమై నన్ను అడగవద్దు.. జిల్లా నుంచి అనుమతులు వస్తున్నాయి.. జిల్లా అధికారులను అడగాలన్నారు. అది కూడా ఫోన్‌లో వివరణ కోరవద్దని.. కార్యాలయానికి వచ్చి అడగాలని సూచించారు.

అపెక్స్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

స్వయం పాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 19 : జిల్లా కేంద్రంలోని అపెక్స్ సెంట్రల్ స్కూల్‌లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉన్నతాధికారులుగా, ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ.. పర్యవేక్షించారు. కలెక్టర్‌గా మహవిష్ మనాల్, డీఈవోగా వరుణ్‌గౌడ్, ఎంఈవోగా సాయిఅక్షర, కరస్పాండెంట్‌గా శన్వితా ఠాకూర్, ప్రిన్సిపాల్‌గా, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ శివజ్యోతి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్ శేఖరయ్య, పర్వేజ్ అన్సారీ, భీమలింగేశ్వర్‌రావు, రాఘవేంద్రకుమార్‌లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

మూసాపేట(అడ్డాకుల), మార్చి 19 : ఇరువర్గాలపై వేర్వేరుగా రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. అడ్డాకుల మండలంలోని పొన్నకల్ గ్రామానికి చెందిన ఎలుసరి రామస్వామి, శివకుమార్‌తో పాటు కుటుంబ సభ్యులను అదేగ్రామానికి చెందిన కావలి వెంకటయ్య, చంద్రశేఖర్‌లు కులం పేరుతో దూషించారని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కావలి వెంకటయ్య, చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను, దాడి చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై కూడా రామస్వామి, శివకుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు, ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదులతో పరస్పర కేసులు నమోదైనట్లు ఎస్సై తెలిపారు.

నిందితుడి రిమాండ్‌కు తరలింపు

మద్దూర్ (కొత్తపల్లి), మార్చి19 : మైనార్ బాలికపై అత్యాచారం చేసిన కేసు లో నిందితుడిని రిమాండ్‌కు పంపించిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. బుధవా రం కోస్గి సీఐ సైదులు కథనం మేరకు గుండుమాల్ మండలంలోని ఓ గ్రామానికి చేందిన బాలికను నల్గొండ జిల్లా మిర్యాల గూడ మండలం బల్లు నాయక్ తండాకు చెందిన ధనావత్ పవన్‌కుమార్ అనే యువకుడు ఇంస్టాగ్రామంలో పరిచయం చేసుకుని ప్రేమ పేరుతో మోసగించి మైనార్ బాలికను బలాత్కారం చేశాడు. ఈ విషయంపై బాధితురాలి అన్న ఈ నెల 3వ తేదీ నుంచి కనబడుట లేదాని ఈనెల నాలుగో నానుమద్దూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా విచరణ చేపట్టి పరారీలో ఉన్న నిందుడిని పట్టుకని కోస్గి సీఐ న్యాయస్థానం ముందు బుధవారం ప్రవేశ పేట్టగా గౌరవ మెజిస్ట్రేట్ నిందుతుడిని సబ్‌జైల్‌కు పంపించడం జరిగిందాని సిఐ తెలిపారు.

జిలాల్‌పూర్‌లో స్టేజీ వద్ద శవం లభ్యం

నారాయణపేటరూరల్, మార్చి 19 : పేట మండలంలోని జిలాల్‌పూర్ గ్రామ స్టేజి వద్ద గ్రామస్తులు ఓ మృతదేహాన్ని గుర్తించారు. కర్నాటకకు చెందిన పర్మన్‌పల్లి వాసి మొగులప్ప (59)మృతదేహంగా గుర్తించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 16న మొగులప్ప ఇంటి నుంచి సాయంత్రం 4 గంటలకు బయలుదేరి వెళ్లాడు. అయితే అతనికి కల్లుతాగే అలవాటు ఉండటంతో జిలాల్‌పూర్ స్టేజీ వద్ద కల్లు దుకాణానికి తరుచూ వెళ్లి వస్తుండేవాడు. సోమవారం మొగులప్ప కుమారుడు రమేశ్ తన తండ్రి కోసం మేనత్త, ల్లెలికి ఫోన్ చేసి తెలుసుకోవడంతో ఆయన రాలేదని సమాధానం ఇచ్చారు. దీంతో అటు ఇటు వెతకడం ప్రారంభించారు. బుధవారం జిలాల్‌పూర్ గేట్ సమీపంలో ఓ శవం ఉందని సమాచారం తెలువగా అక్కడికి వెళ్లి పరిశీలించి తన తండ్రి మొగులప్ప శవంగా గుర్తించి కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాదవశాత్తు కిందపడి మరణించడని మాకు ఎలాంటి అనుమానం లేదని మృతుడి కుమారుడు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

సునీతా విలియం త్వరగా కోలుకోవాలని పూజలు

మరికల్, మార్చి 19 : అంతరిక్షం నుంచి భూమికి చేరిన సునీతా విలియం త్వరగా కోలుకోవాలని బుధవారం మండల కేంద్రంలోని సరస్వతీదేవి ఆలయంలో పీస్ ఎంజెల్స్ విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో మనోరంజనితోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లితిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

దివ్యాంగ విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలి



దివ్యాంగ విద్యార్థులకు పరికరాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేటటౌన్, మార్చి 19 : దివ్యాంగులకు పుట్టుకతోనే ప్రత్యేకమైన నైపుణ్యాలు వస్తాయని, వారిలో ఉన్న సృజనాత్మకత నైపుణ్యాలను గుర్తించి వెలికి తీస్తే ప్రతిభావంతులుగా మారతారని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో భారత కృతిమ అవయవాల నిర్మాణ సంస్థ(అలిమ్ కో), సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవిత కేంద్రాల్లో దివ్యాంగ విద్యార్థులకు ఇస్తున్న ప్రత్యేక శిక్షణను తల్లిదండ్రులు ఉపయోగించుకొని వారికి జీవన నైపుణ్యాలు నేర్పించాలన్నారు. భవిత కేంద్రాల్లో వారానికి ఒకసారి ఫిజియోథెరపి సేవలు అందిస్తారని దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా అందే ప్రోత్సాహకాలను తమ పిల్లలకు అందేలా చూడాలన్నారు. గత ఆగస్టులో నిర్వహించిన అసెస్మెంట్ క్యాంపులో 85 మంది దివ్యాంగ విద్యార్థులను గుర్తించమని, వారికి అవసరమైన పరికరాలు కాలిపర్స్, వినికిడి యంత్రాలు, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, సీపీ చైర్స్, ఎంఆర్ కిట్స్, రొలేటర్స్ తదితర పరికరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, ఎంఈవో బాలాజీ, అలిమ్ కో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పీయూలో నియామకాలు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 19 : పాలమూరు యూనివర్సిటీలోని పలు విభాగాలకు అధిపతులను నియమిస్తూ వైస్ ఛాన్స్‌లర్ జీఎన్ .శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం వీసీ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో విభాగాధిపతులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగాధిపతిగా పీయూ పీఆర్వో డా.శేకుంటి రవికుమార్‌ను నియమించారు. బోటనీ విభాగం-శివ కుమార్‌సింగ్, ఎంబీఏ-జావీద్‌ఖాన్, కంప్యూటర్ సైన్స్-సబితా, ఎకనామిక్స్-వెంకటరా ఘవేందర్, ఎడ్యుకేషన్-ఆంజనేయులు, మ్యాథమాటిక్స్-సురేశ్, సోషల్‌వర్క్స్-మాధురి మోహన్, జువాలజీ-వేణులకు ఉత్తర్వుల కాపీలు అందించారు. కార్యక్రమంలో పీయూ రిజిస్ట్రార్ ఆచార్య డి.చెన్నప్ప పాల్గొన్నారు.

విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సాయం

పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నందిని అనే విద్యార్థిని కామెర్లు, థైరాయిడ్ సమస్యలతో బాధపడుతూ మృతి చెందింది. ఈ నేపథ్యంలోనే పీయూ వైస్‌చాన్స్‌లర్ జీఎన్.శ్రీనివాస్ విషయం తెలుసుకుని ఆమె కుటుంబాన్ని బుధవారం పరమార్శించి ఓదార్చారు. రూ. 25వేలు ఆర్థికసాయం అందించారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మూసాపేట, మార్చి 19 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉంటూ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మండలంలోని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జానంపేట ప్రాథమిక ఆరోగ్యంలోని ఓపీ విభాగంతోపాటు, ఇన్ పేషెంట్ వార్డును, ల్యాబ్‌ను, మందుల నిల్వ గదిని పరిశీలించారు. ధవాఖానకు వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వైద్య సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ధవాఖానలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులు శ్రద్ధగా చదవాలి

భూత్పూర్, మార్చి 19 : విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ శ్రద్ధగా చదవాలని కలెక్టర్ విజేయేందిరబోయి అన్నారు. బుధవారం రాత్రి స్థానిక కస్తుర్బా బాలికల పాఠశాలకు జిల్లా బస చేయడానికి వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ మీకు పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలేంటని అడిగారు. ఇందుకు విద్యార్థులు మేడం మాకు ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు. అలాగే మరుగుదొడ్లు బాగున్నాయా?, రోజూ స్నానం చేస్తున్నారా? చేస్తే ఎప్పుడు చేస్తున్నారని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మీరు చిన్నప్పటి నుంచి అన్ని తరగతులను పాస్ అవుతూ వస్తున్నారు. ఇప్పుడు పదో తరగతిలో కూడా పాస్ అవుతారు. భయపడకుండా నిధానంగా పరీక్ష రాయాలని కోరారు. కార్యక్రమంలో డీఈవో ప్రవీణ్‌కుమార్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, జిల్లా బాలికల సంక్షేమ అధికారి జరీనాబేగం, తాసీల్దార్ జయలక్ష్మి, ఎంపీడీవో ప్రబాకరాచారి, ఏఎంవో శ్రీను, ఎంఈవో ఉషారాణీ, ఏస్‌వో ప్రవీణ, ఆర్ఐ వెంకటేశ్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు ఇవ్వమంటే అరెస్టులు చేస్తారా ?

- సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్

మాజీ సర్పంచులను అరెస్టు చేసిన పోలీసులు

జడ్చర్లటౌన్, మార్చి 19 : గ్రామాల్లో సర్పంచులు సొంత నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ఇవ్వమంటే కాంగ్రెస్ సర్కారు అరెస్టులు చేయిస్తోందని సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్ అన్నారు. బుధవారం సర్పంచుల పెండింగ్ బిల్లుల కోసం ఛలో అసెంబ్లీ కార్యక్రమం తలపెట్టిన నేపథ్యంలో సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. జడ్చర్ల మండలంలోని మాజీ సర్పంచులను జడ్చర్ల పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి జరగాలన్న ఉద్దేశంతో సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని 15 నెలలుగా ప్రభుత్వంతో పోరాటం చేస్తుంటే నేటికి సీఎం రేవంత్‌రెడ్డి స్పందించటంలేదని, బిల్లులు రాక అప్పులబాధతో మనోవేదనకు గురై కొందరు సర్పంచులు ఆత్మహత్యకు పాల్పడిన సందర్భాలున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు పూర్తిగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్పంచులను అరెస్టు చేసిన పోలీసులు

దేవరకద్ర, మార్చి 19: పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడికి హైదరాబాద్ వెళ్తున్న మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. మండలంలోని చౌదర్‌పల్లి మాజీ సర్పంచ్ యుగేందర్‌రెడ్డి, హాజిల్లాపూర్ మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డిలు మాట్లాడుతూ పెండింగ్ బిలులు ఇవ్వాలని ప్రభుత్వానికి మోర పెట్టుకున్న చెల్లించకపోవడం సిగ్గుచెటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షలను అరెస్టు చేయడమే సరిపోయిందని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన చేసేందుకు కూడ అవకాశంలేకుండ అరెస్టులతో ఎంతకాలం బెదిరిస్తారన్నారు.

ఆశ కార్యకర్తలపై అణిచివేత ధోరణి సరికాదు

నారాయణపేట టౌన్, మార్చి 19 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న వారిపై అణిచివేత ధోరణి ప్రదర్శిస్తుండడం సరికాదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి బాల్‌రాం అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆశ వర్కర్లకు రూ.18వేల వేతనం చెల్లిస్తామని ఇచ్చి హామీని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మమత, శ్రీదేవి, పార్వతి, అనురాధ, రాధిక, విజయలక్ష్మి, నాగమణి, శశికళ పాల్గొన్నారు.

ఆపన్న హస్తం కోసం క్రీడాకారిణి ఎదురుచూపు

క్రీడాకారిని శిరేఖ

మక్తల్, మార్చి 19 : కటిక పేదరికంలో పుట్టి చదువులో రాణిస్తూ జాతీయ స్థాయి ఖోఖోలో రాణించేందుకు అపన్నుల హస్తం కోసం ఓ క్రీడాకారిని ఎదురుచూస్తుంది. వివరాలలోకి వెళితే మక్తల్ మండలం కర్ని గ్రామానికి చెందిన ఎరకాలి రాములు కూతురు శిరేఖ అదే గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్నది. అయితే గత జనవరి జనవరి 9నుంచి 11వరకు వరంగల్ జిల్లాలోని జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభకనబర్చి జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైంది. అయితే జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో తనను ఎవరైనా ఆర్థికంగా సహకరించాలని కోరుతున్నది. తనకు ఆర్థిక సాయం చేయదలిచిన వారు ఫోన్ 9059999610 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మొబైల్ ఫోన్లు రికవరీ
బాధితులకు అందజేత

నారాయణపేట, మార్చి 19 : రెండు నెలల్లో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో బాధితులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను పోలీసులు రికవరీ చేసి బుధవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్‌గౌతమ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన టెక్నాలజీ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌లు రికవరీ చేస్తామని, వీటి విలువ రూ.7లక్షలు ఉంటుందన్నారు. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పోయిన ఫోన్‌లను ట్రేస్ చేసి పట్టుకోవడంలో కృషి చేసిన ఐటీ కోర్ కానిస్టేబుల్ రమేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు శివశంకర్, రాజేందర్‌రెడ్డి, రాంలాల్, ఎస్సైలు ఉన్నారు.

భయం లేకుండా పరీక్షలు రాయాలి

కృష్ణ, మార్చి 19 : పదో తరగతి పరీక్షలను విద్యార్థులు భయంలేకుండా రాయాలని మండల విద్యాధికారి నిజామోద్దీన్ అన్నారు. బుధవారం మండలంలోని గుడెబల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం గణేశ్‌సింగ్ ఆధ్వర్యంలో జరిగిన పదో తరగతి విద్యార్థుల విడ్కోలు సమావేశానికి ఎంఈవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 10వ తరగతి పరీక్షలను విద్యార్థులు భయంలేకుండా రాయాలని ఇష్టపడి చదివి మంచి ఫలితాలు పొందాలని విద్యార్థులను కోరారు. పదో తరగతి తర్వాత విద్యార్థులు ఇంటర్ స్థాయిలో మంచి కోర్సులను తీసుకొని భవిష్యత్తులో ఉన్నత పదువులు పొందాలని సూచించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులె పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్, మాజీ ఉపసర్పంచ్ ఉశేనప్ప, ఉపాధ్యాయులు తిరుమలరావు, అర్జున్, రాజన్న, చంద్రశేఖర్, శ్రీనివాసులు, రవి, అనిల్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం రామకృష్ణ, నర్మద, ఆనంద, భాగ్యమ్మ, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోటీలకు క్రీడాకారుల ఎంపిక

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 19 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాలో ఈనెల 20 నుంచి 27వ తేదీ వరకు జరిగే నేషనల్ ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరిలో అండర్ - 10 కంపౌండ్ బాలికల్లో శ్రీహిత రాథోడ్, సిద్దిక్షాగౌడ్, అయేషాఫాతిమా, బాలుర విభాగంలో రోషన్ ఏకలవ్య, హిమాన్ష్, అండర్ 10 ఇండియా రౌండ్‌లో రోహణ్, అండర్ -13 బాలికల కంపౌండ్‌లో సమీక్ష గౌడ్, అయేషా, షేర్వాణి, సన్నీబా, ఐషా సిద్దిఖ్ బాలుర విభాగంలో కృత్తిక్, మనీశ్వర్, చంద్రనిల్, అండర్ -15 బాలికల విభాగంలో సన్నిబా, సమీక్షాగౌడ్, షేర్వాణి, బాలుర విభాగంలో శ్రీవాస్తవ్, రిజర్వు విభాగంలో కౌషిక్ యాదవ్ ఎంపికైనట్లు కోచ్ జ్ఞానేశ్వర్ తెలిపారు. నేషనల్ టోర్నీకి వెళ్లుతున్న క్రీడాకారులను బుధవారం ఆర్చరీ సెక్రటరీ రాంచంద్రయ్య అభినందించారు.

పకడ్బందీగా 'పది' పరీక్షలు

- 'నమస్తే తెలంగాణ'తో డీఈవో ప్రవీణ్‌కుమార్

ప్రవీణ్‌కుమార్, డీఈవో, మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 19 : ఈనెల 21వ తేదీ నుంచి పది పరీక్షలు ప్రారంభంకానున్నాయి. వీటి నిర్వహణకు జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని, విద్యార్థులు ఒత్తిడి వీడి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని డీఈవో ప్రవీణ్‌కుమార్ సూచించారు. గ్రేడింగ్ విధానం తొలగించి ఈ విద్యా సంవత్సరం నుంచి ధ్రువపత్రాలపై మార్కులు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 'నమస్తే తెలంగాణ'తో ఇంటర్వ్యూలో డీఈవో పేర్కొన్న అంశాలు ఆయన మాటల్లోనే..

అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం : జిల్లాలోని 17 మండలాల పరిధిలో 60 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఈ ఏడాది 12,769 మంది విద్యార్థులు (బాలికలు-6226, బాలురు-6543) పరీక్షలకు హాజరుకానున్నారు. కేంద్రాల్లో తాగునీరు, గదుల్లో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేశాం. విద్యుత్తు అంతరాయం లేకుండా ఆశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బంది, వేసవి నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతాం.

సీసీ కెమెరాలతో పర్యవేక్షణ : జిల్లాలో 60 పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. ప్రశ్నపత్రాలు తెరవడం, జవాబు పత్రాలను సీల్ చేయడం అంతా వీటి పర్యవేక్షణలోనే కొనసాగుతాయి. ప్రతి కేంద్రంలో సీఎస్, డీవోలతో పాటు సిట్టింగ్ స్క్వాడ్లు పర్యవేక్షిస్తారు. వీరు కాకుండా ఫ్లయింగ్ స్క్వాడ్లు 4, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 4 తనిఖీ చేస్తాయి. ఇన్విజిలేటర్లు 634 ఉంటారు. విద్యాశాఖ మొదటిసారి క్యూర్ కోడ్‌తో ముద్రించిన జవాబు పత్రాలు సరఫరా చేసింది. వీటితో పారదర్శకత పెరగనుంది. భౌతిక, జీవశాస్త్రాలకు 12 పేజీలు, మిగిలిన సబ్జెక్టులకు 24 పేజీలతో జవాబు పత్రాలుంటాయి.

శతశాతం ఉత్తీర్ణత సాధ్యమే : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు నవంబర్ నుంచి ప్రత్యేక ప్రణాళిక అమలు చేశాం. ఒత్తిడిని ఎలా అధిగమించాలో నిపుణులతో సూచనలు చేశాం. విద్యార్థులు ఆందోళన చెందకుండా పరీక్షలు రాస్తే వందశాతం ఉత్తీర్ణత సాధ్యమవుతుంది.

కనీస నిద్ర తప్పనిసరి : ఉదయం 9:30గంటలకు పరీక్షలు ప్రారంభమవుతాయి. గంట ముందు నుంచి కేంద్రంలోకి అనుమిస్తారు. 9:35 గంటల వరకు అనుమతి ఉంటుంది. కానీ చివరి నిమిషం వరకు చూడొద్దు. ఓఎంఆర్ షీట్లు సరిచూసుకోవాలి. ఏదైనా పరీక్షలో తెలియక పొరపాటు చేస్తే దాన్ని అంతటితో వదిలేసి, తదుపరి పరీక్షకు సన్నద్ధం కావాలి.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నారాయణపేటరూరల్, మార్చి 19 : పేట జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో గోవిందరాజులు తెలిపారు. పేట జిల్లా వ్యాప్తంగా 38 రెగ్యులర్, ఒక్క ప్రైవేట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అందులో ఏ కేటగిరి 17 సెంటర్లు, బీ కేటగిరి 15, సీ కెటగిరి 7 సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. 3,586 మంది బాలురు, 4,051 మంది బాలికలు మొత్తం 7,637 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అలాగే 65 మంది ప్రైవేటు విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో పరీ